జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 29-1-2026 పేజీలు : 13

## నిబంధనల ప్రకారం
# నామినేషన్ ప్రక్రియ..

7 లో..

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్**



**జమ్మికుంట, జనవరి 28 (ప్రజాజ్యోతి):** ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.

## మున్సిపల్ సమరం..
# ఘురా..




**కరీంనగర్, (ప్రజాజ్యోతి)**

బుధవారం నుండి నామినేషన్ల పర్వం మొదలయింది. మేయర్ పీఠం కైవసం చేసుకోవడం కోసం బి ఆర్ ఎస్, కాంగ్రెస్, బిజెపి వ్యూహాలు రచిస్తున్నాయి. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠం కేంద్రంగా రాజకీయ వేడి ఒక్కసారిగా పెరిగింది. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మూడు ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా ఈ ఎన్నికలను తీసుకోవడంతో నగర రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి. అధికార, ప్రతిపక్ష వ్యూహాలతో పాటు తెరవెనుక ఆశావహుల కదలికలు చర్చనీయాంశంగా మారాయి.

మిగతా 13లో...

**కరీంనగర్ మేయర్ పీఠంపై బీఆర్ఎస్,కాంగ్రెస్,బీజేపీ గురి**

# పర్యావరణ సంరక్షణకు శాస్త్రీయంగా మైనింగ్ మూసివేత

- కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి
- మైనింగ్ క్లోజర్ ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలి
- మైనింగ్ ద్వారా వచ్చే ఆదాయంలో 25 శాతం స్థానిక అభివృద్ధికి కేటాయింపు
- మైనింగ్ ప్రభావిత గ్రామాలలో డి.ఎం.ఎఫ్.టి నిధులతో ఉచితంగా సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు
- మైనింగ్ శాఖ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన కేంద్ర మంత్రి




మిగతా12లో...



## చొప్పదండి మున్సిపల్ పై
# గులాబీ జెండా ఎగురవేస్తాం

- మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్
- బిఆర్ఎస్ కార్యకర్తలు సమన్వయంతో విజయ డంక మ్రోగించాలి
- బిఆర్ఎస్వి విభాగం రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు తుంగ బాలు

6 లో..

# అక్షర 'దీపిక'.. చిన్నారుల పాలిట విద్యా కల్పవల్లి

**-నర్రశాలపల్లి పాఠశాలలో ఆటపాటల బోధన-వృత్తి పట్ల అంకితభావం**

**- చిన్నారుల ప్రగతే పరమావధి**





**ఎన్టీపీసీ, (ప్రజాజ్యోతి), జనవరి 28:** బాల్యం అనే బంకమట్టికి అక్షర రూపం ఇస్తూ.. చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారు ఆ ఉపాధ్యాయురాలు. పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం ఎన్టిపిసి పరిధిలోని నర్రశాలపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ టీచర్?గా పనిచేస్తున్న దీపిక, తనదైన శైలిలో బోధన చేస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాల అంటే కేవలం చదువు మాత్రమే కాదు, అది ఒక సంపూర్ణ వికాస కేంద్రమనిఆమెనిరూపిస్తున్నారు.**ఆటపాటలసందడి..**సాధారణంగా పాఠశాల అంటే భయపడే చిన్నారులకు, దీపికా టీచర్ దగ్గరకు వెళ్లడమంటే ఎంతో ఇష్టం. తరగతి గదిని ఒక ఆటస్థలంగా మారుస్తూ, పాటల ద్వారా వర్ణమాలను నేర్పిస్తూ చిన్నారుల మనసు గెలుచుకుంటున్నారు. ప్రభుత్వం సమకూర్చిన విద్యా ఉపకరణాలను (టీఎల్ఎం) అద్భుతంగా వినియోగిస్తూ, కఠినమైన విషయాలను సైతం సులభంగా అర్థమయ్యేలా వివరిస్తున్నారు.

**తపన.. అన్వేషణ..**వృత్తిలో చేరిన నాటి నుంచి నేటి వరకు అదే ఉత్సాహంతో పనిచేస్తున్న ఆమె, నిత్యం విద్యార్థుల జ్ఞాన ప్రగతి కోసమే పరితపిస్తారు. పిల్లలు పలకపై అక్షరాలు దిద్దుతుంటే, వారి కళ్లలో కనిపించే ఆనందమే తన విజయమని ఆమె భావిస్తారు. నర్రశాలపల్లి పాఠశాలకు ఒక 'చిరు దివ్వె'లా మారి, జ్ఞాన జ్యోతులను వెలిగిస్తున్న దీపిక కృషిని స్థానికులు, తోటి ఉపాధ్యాయులు కొనియాడుతున్నారు.

**అంకితభావానికి నిలువుటద్దం:**కేవలం బోధనకే పరిమితం కాకుండా, ప్రతి విద్యార్థి వ్యక్తిగత ప్రగతిని పర్యవేక్షిస్తూ, వారు క్రమశిక్షణతో పెరిగేలా శ్రద్ధ తీసుకుంటున్నారు. "విద్యార్థులే నా ప్రపంచం.. వారి ఎదుగుదలే నా పరమావధి" అంటూ ఆమె చేస్తున్న కృషి ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

# బందనకల్ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతం



**ముస్తాబాద్, జనవరి 28( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బందనకల్ గ్రామంలో బుధవారం రోజున ఉచిత పశు వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ , ఉప సర్పంచ్ సుమన్ , మండల పశు వైద్యాధికారి డాక్టర్ నిఖిల పాల్గొన్నారు.అలాగే మండల పశు వైద్య సిబ్బంది విజయ్, గోపాలమిత్ర సూపర్వైజర్ రాములు, గోపాలమిత్రులు భాస్కర్, శ్రీకాంత్, సంతోష్ లు ఈ కార్యక్రమంలో పాల్గొని పశువులకు అవసరమైన చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. దూడలకు నట్టల మందును తాగించి పశువుల ఆరోగ్య సంరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ ఉచిత శిబిరంతో గ్రామంలోని పశు పాలక రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# జనవరి 30 నుంచి స్పర్శ్ లెప్రసి అవేర్‌నెస్ క్యాంపెయిన్

**జీరో టిబి గ్రామాల లక్ష్యంగా నిరంతర స్క్రీనింగ్**

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ప్రమోద్ కుమార్**



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 28 (ప్రజా జ్యోతి):** జిల్లాలో ప్రజారోగ్య కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో సూపర్వైజర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు స్పర్శ్ లెప్రసి అవేర్?నెస్ క్యాంపెయిన్ (ఎస్ఎల్ఏసి) కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, గ్రామపంచాయితీ సమావేశాలు తదితర వేదికలలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఇతర వైద్య సిబ్బంది మరియు డీపీఎంఓలు లెప్రసి వ్యాధిపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. క్షయ వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే జీరో టిబి గ్రామాలుగా గుర్తించబడిన గ్రామాల్లో స్క్రీనింగ్ పరీక్షలు కొనసాగించడంతో పాటు, మిగిలిన గ్రామాలను కూడా జీరో టిబి గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు. టిబి రోగులకు పోషణ కోసం నెలకు రూ.1000 చొప్పున ఆరు నెలల పాటు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, టిబి సంబంధిత అన్ని పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అంతర ఇంజెక్షన్లు వంటి తాత్కాలిక గర్భనిరోధక పద్ధతుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. నాలుగో విడత ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) స్క్రీనింగ్ ను మార్చి 2025 నాటికి పూర్తిచేయాలని, రక్తపోటు, మధుమేహం ఉన్న వారికి మందులు సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు. క్యాన్సర్ కేసుల ఫాలో-అప్ సేవలు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండంలో అందుబాటులో ఉన్నాయని, ఈ సదుపాయాలను ప్రజలు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం ప్రతి బుధవారం, శనివారం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలు నిర్వహించాలని, వైద్య సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్. రాజమౌళి, డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ వి. వాణిశ్రీ, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి. కిరణ్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, పీహెచ్ఎన్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ గుంటుపల్లి చెరువు తండాలో 50 కిలోల బియ్యం వితరణ



**ఎల్లారెడ్డిపేట జనవరి 28( ప్రజాజ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని గుట్టపల్లి చెరువు తండాలో గుగులోతు రవి అకాల మరణం చెందడంతో మృతుని భార్య మంజుల కూతురు స్రవంతి చిన్న కూతురు చిట్టి కుమార్ దినేష్ తల్లిదండ్రులైన హరి సింగ్ పోషణ భారంగా ఉండడం చేత అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఆకుల మురళి గౌడ్ దృష్టికి తీసుకురావడంతో తక్షణ సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఆర్థిక పరిస్థితి తెలుసుకొని ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుపతి నాయక్ ,పుణ్యా నాయక్, గుగులోత్ మోహన్ , జవార్ నాయక్ ,బడే రమేష్ పశువుల శంకర్ ,రాధారపు శంకర్ గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

# వేములవాడ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు



**వేములవాడ, జనవరి,28,(ప్రజాజ్యోతి).** వేములవాడ మున్సిపల్ 28 వార్డుకు చెందిన గోపన్నగారి మాధవి లత బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకిఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులవిజయంకోసంకృషిచేయాలనివిప్‌సూచించారు. గతపదిసంవత్సరాలలోగతప్రభుత్వంవేములవాడఅభివృద్ధినివిస్మరించిందనిఅన్నారు. వేములవాడపట్టణంలోజరుగుతున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీఅభ్యర్థులకుఅండగా ఉండాలని పిలుపునిచ్చారు.

# ప్రారంభానికి సిద్ధమైన భవితా సెంటర్

**మండల వనరుల కేంద్రంలో**



**ఎల్లారెడ్డిపేట జనవరి 28 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రం వద్ద కొత్తగా తొమ్మిది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన భవిత సెంటర్ ప్రత్యేక దివ్యాంగుల అవసరాల కోసం ఏర్పాటుచేసిన భవనంలో అన్ని అంగులతో నిర్మించారు. దీనిని త్వరలో ప్రారంభిస్తామని మండల విద్యాధికారి కృష్ణ హరి తెలిపారు.

# మండల విద్యాధికారికి ఆత్మీయ సన్మానం

**ఎల్లారెడ్డిపేట జనవరి 28 (ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఉత్తమ మండల విద్యాధికారిగా శ్రీకృష్ణ హరి కలెక్టర్ చే అవార్డు అందుకున్న సందర్భంగా మండలంలోని క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ మండల వనరుల కేంద్ర సిబ్బంది కలిసి ఆత్మీయ సన్మానం చేశారు. కార్యక్రమంలో సిఆర్పి లో జల్లి చంద్రయ్య ,ఉపేందర్, శ్రీనివాస్, రాజు, లావణ్య ,రోషిని, రమేష్ పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**కొనరావుపేట: జనవరి.28(ప్రజా జ్యోతి):**
కొనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో అనారోగ్య కారణాలచే ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ పెట్టుకున్న లబ్ధిదారులు బాస పొచవ్వ,60 వేలు మారుపాక గణేష్,25 వేల రూపాయల చెక్కులను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఉపసర్పంచ్ లంబరాజు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ ,మాజీ ఎంపిటిసి రాజయ్య ,కళ్యాణ్ ,మనోహర్,అజ్జు, సిద్ధు, తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్యానికి అనుగుణంగా నర్సరీ పనులు

**- రామగిరి ఎంపీడీఓ శైలజారాణి**

**- పన్నూరు గ్రామంలో నూతన నర్సరీ, గోట్ షెడ్ పనుల పరిశీలన**



**రామగిరి, జనవరి 28 (ప్రజాజ్యోతి) :**
రామగిరి మండల పరిధిలోని పన్నూరు గ్రామంలో 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏర్పాటు చేస్తున్న నూతన నర్సరీ మొక్కల పెంపక పనులను మండల ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో జరుగుతున్న బ్యాగ్ ఫిల్లింగ్ ప్రక్రియను దగ్గరగా పరిశీలించి, ప్రతి బ్యాగ్‌లో తప్పనిసరిగా ఎరువులు కలిపి నింపాలని అధికారులకు సూచించారు. అలాగే ఒక వరసకు వెయ్యి బ్యాగులు పట్టేలా ప్రణాళికాబద్ధంగా అమరిక చేయాలని తెలిపారు. నర్సరీ పనులు నాణ్యతతో పాటు లక్ష్యానికి అనుగుణంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. తదుపరి కార్యక్రమంగా పన్నూరు గ్రామంలో నిర్మిస్తున్న నూతన గోట్ షెడ్‌ను ఎంపీడీవో పరిశీలించారు. గోట్ షెడ్ నిర్మాణం గ్రామీణ ఉపాధి, పశు పోషణాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. పనులు వేగంగా, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామాభివృద్ధికి ఇటువంటి పనులు కీలకమని, ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో పన్నూరు గ్రామ సర్పంచ్ చిందం మహేష్, గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రేమలత, ఈసీ మౌనిక, టి.ఏ. అఖిలతో పాటు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఉద్యోగం సాధించిన పూర్వ విద్యార్థికి సన్మానం

**రామడుగు,జనవరి28(ప్రజా జ్యోతి):**రామడుగు మండలం వెలిచాల సరస్వతి హైస్కూల్ పూర్వ విద్యార్థి ఎముండ్ల రాజు రైల్వేలో అసిస్టెంట్ లోకోపైలట్ ఉద్యోగం సాధించినందుకు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ బుధవారం అభినందించారు. 2017--18లో పదో తరగతి పూర్తిచేసిన రాజు హైదరాబాద్ లో డిప్లొమా,బీటెక్ పూర్తిచేసి గతేడాది రైల్వే ఉద్యోగానికి ఎగ్జామ్ రాశాడు.ఇటీవలి ఫలితాల్లో రాజు అసిస్టెంట్ లోకోపైలట్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్స్ రాజును అభినందించారు.



# ‘సమ్మక్క-సారలమ్మ’ ఆడియో-వీడియో సీడీ ఆవిష్కరణ

**ఘనంగా ఆవిష్కరించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్**

**పొట్లాల నాగరాజు కృషి అభినందనీయం**

**గోదావరిఖని ,(ప్రజా జ్యోతి) జనవరి 28:**
గిరిజన వీరవనితలు, పౌరుషానికి ప్రతీకలైన సమ్మక్క-సారలమ్మల పోరాట గాథను నేటి తరానికి అందించేందుకు కళాకారులు చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. బుధవారం సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. దుర్గం నగేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంచిర్యాల జిల్లాకు చెందిన వర్ధమాన కళాకారుడు పొట్లాల నాగరాజు రూపొందించిన ‘సమ్మక్క--సారలమ్మ’ ఆడియో-వీడియో సీడీని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతిలో మేడారం జాతరకు, సమ్మక్క--సారలమ్మల పోరాట పటిమకు విశిష్ట స్థానం ఉందని పేర్కొన్నారు. కవిగా, రచయితగా, దర్శకుడిగా, నిర్మాతగా బహుముఖ పాత్రలు పోషిస్తూ నాగరాజు ఈ పాటను అత్యంత అర్థవంతంగా, ప్రభావవంతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఎన్ఆర్పి (బీ=జ) మ్యూజిక్ ఛానల్ ద్వారా విడుదలైన ఈ పాటను ప్రజలందరూ వీక్షించి ఆదరించి, కళాకారుడిని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాడీ లోకేష్, కాంగ్రెస్



ఎన్టిపిసి పట్టణ అధ్యక్షులు ఆసిఫ్ పాషా, 34వ డివిజన్ అధ్యక్షులు బొడిగ భరత్ గౌడ్, ఈదునూరి రవి, సింగర్ చందుతో పాటు పలువురు కళాకారులు, నాయకులు పాల్గొన్నారు. సాంస్కృతిక మాధ్యమాల ద్వారా ప్రజల చరిత్రను, పోరాటాలను భావితరాలకు చేరవేయడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని పలువురు అభిప్రాయపడ్డారు.

# కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేద్దాం

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**కరీంనగర్ టౌన్, జనవరి 28( ప్రజాజ్యోతి):**
కార్పొరేషన్ ఎన్నికల్లో నాయకులం కార్యకర్తలం అందరం కలిసి సమిష్టిగా కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దామనీ, నగరపాలక సంస్థపై కాంగ్రెస్ జెండా ఎగరవేద్దామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో పోటీ చేసే కార్పొరేటర్ ఆశావహులతో బుధవారం సాయంత్రం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సమావేశానికి వెలిచాల రాజేందర్ రావ్ హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కష్టపడి పనిచేసిన నాయకులు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ పెద్దలు తగిన న్యాయం చేస్తారని తెలిపారు. వారందరికీ నామినేటెడ్ పదవులు దక్కుతాయని పేర్కొన్నారు. పార్టీలో సీనియారిటీ ఆదరణ ఆర్థిక పరిస్థితి సర్వే ప్రకారం కార్పొరేటర్ టికెట్లు అధిష్ఠానం కేటాయిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో



డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ టౌన్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్ ఇతర ముఖ్య నేతలు కార్పొరేటర్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఆశావాహులు డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మున్సిపల్‌లో తొలి రోజు 11 నామినేషన్లు

**జమ్మికుంట, జనవరి28( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల స్వీకరణ తొలి రోజున 11 నామినేషన్లు దాఖలైనట్లు మున్సిపల్ కమిషనర్ మహ్మద్ ఆయాజ్ తెలిపారు. మొత్తం 30 వార్డుల్లో 10 వార్డులకు నామినేషన్లు వచ్చాయని తెలిపారు. 3, 6, 11, 15,



16, 27, 28, 30 వార్డుల్లో ఒక్కో నామినేషన్ రాగా, 20వ వార్డులో రెండు నామినేషన్లు వచ్చాయి. నామినేషన్ పత్రాలకు అవసరమైన ధృవపత్రాలు జతపరచాలని, లేనిపక్షంలో దరఖాస్తులు తిరస్కరించే అవకాశం ఉందని సూచించారు.

# మధుర నగర్ లో వనదేవతల జాతరనేడు గద్దెకు చేరనున్న సామక్క

**- గద్దెకు చేరుకున్న సారలమ్మ- భక్తులతో కోలాహలంగా మారిన వంటశాల గుట్ట**

**గంగాధర జనవరి 28:(ప్రజా జ్యోతి):**
గంగాధర మండలం మధుర నగర్ గ్రామంలోని వంటశాల గుట్టకు బుధవారం సామక్క - సారలమ్మ జాతర వేడుకలు ప్రారంభమయ్యాయి. బుధవారం సాయంత్రం సారలమ్మ ను కోయదొరలు గద్దెకు చేర్చారు. గురువారం సాయంత్రం సామక్క గద్దెకు చేరనుంది. 30 న



దేవతల దర్శనం, 31న సాయంత్రం తిరిగి వనదేవతలు వన ప్రవేశం చేయనున్నారు. వనదేవత లను దర్శించుకోవటానికి జనంతో వంటశాల గుట్ట కిక్కిరిసిపోయింది.

# ప్రజాభవన్ వద్ద కాంగ్రెస్ అగ్రనేతలకు ఘన స్వాగతం

**తిమ్మాపూర్ జనవరి 28 ( ప్రజాజ్యోతి ):**
ముంజంపల్లి గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొనేందుకు బుధవారం విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల రాష్ట్ర ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కురువృద్ధుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావులు ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ వద్ద ఘనస్వాగతం లభించింది. టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ , మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారికి శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందించి వారికి స్వాగతం పలికారు. అలాగే వీరికి స్వాగతం పలికిన వారిలో పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బండారి రమేష్,ఒగ్గు దామోదర్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, మామిడి అనిల్ కుమార్, కర్ర



సత్యప్రసన్నారెడ్డి,ముక్కిసరత్నాకర్‌రెడ్డి,భాగ్యలక్ష్మి,జ్యోతి,కె.పద్మ,సి వాచ్ పద్మ, , గూడెల్లి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# మైనార్టీ సెల్ అధ్యక్షునిగా అజాహరుద్దీన్ నియామకం

**తిమ్మాపూర్ జనవరి 28 ( ప్రజాజ్యోతి ):**
కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 8వ డివిజన్(అల్గునూర్) కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షునిగా మహ్మద్ అజాహరుద్దీన్ నియామకమయ్యారు. ఈ మేరకు బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో గోపు మల్లారెడ్డి గెలుపు కోసం పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేష్ యాదవ్, 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి,మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు రహమత్ హుస్సేన్, మాజీ కార్పొరేటర్ చల్లా రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది లక్ష్మీనారాయణ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు,మామిడి నరేందర్ రెడ్డి, చిందం



కిష్టయ్య, దాసం నాగేందర్ జాప రాఘవరెడ్డి, జాప రవీందర్ రెడ్డి, సింగం శ్రీనివాస్, కొమురయ్య, చిల్ల రాములు, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సొంతగూటికి గొల్లపల్లి మాజీ సర్పంచ్ అంజయ్య యాదవ్

**తిమ్మాపూర్ జనవరి 28( ప్రజాజ్యోతి):**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మల్లెత్తుల అంజయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ నుండి నేడు తిరిగి సొంతగూటికి బీఆర్ఎస్ పార్టీలోకి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది నియోజవర్గ, రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ హామీల పేరుతో కాలం గడుపుతూ ప్రజలను మోసం చేస్తుందని అని నేడు తిరిగి పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల రమేష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, సర్పంచ్ ఎలుక ఆంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, పొన్నం అనిల్ గౌడ్, కనకం



కొమురయ్య,పాశం అశోక్ రెడ్డి, మాతంగి లక్ష్మన్, నీలం ఓదెలు,సల్ల మహేందర్, కాల్వ మల్లేశం, సత్యనారాయణ రెడ్డి, సిల్ల పర్శరాములు,అక్బర్‌లి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ పై నిర్లక్ష్యం వద్దు

**జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి 28 (ప్రజాజ్యోతి ):**
గంభీరావుపేట్ మండలం లింగన్నపేట గ్రామంలో, రోడ్డు భద్రతా మాసఉత్సవం సందర్భంగా, గ్రామానికి చెందిన ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు లింగన్నపేట బస్టాండ్ ఆవరణలో, రోడ్డు భద్రత గురించి పాటల ద్వారా, డ్యాన్స్ ద్వారా,మంచి విన్యాసం చేసి డ్రైవింగ్ పై నిర్లక్ష్యం ఉండవద్దని డాన్స్ ద్వారా తెలియజేశారు.ఇట్టికార్యక్రమంప్రజలందరూతిలకించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి వి లక్ష్మణ్ ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించి, ద్విచక్ర వాహనం నడుపునప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అదేవిధంగా కారు ఇతర వాహనములు నడుపు సమయంలో తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని,మరియు మద్యం తాగి వాహనం నడపవద్దని, మొబైల్ ఫోను మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని, సరుకు రవాణా వాహనములను అధికలోడు వేయొద్దని, సీట్లకు మించి ప్రయాణికులు ప్రయాణం చేయొద్దని తెలిపారు. మన ప్రాణాలు మన చేతుల్లో ఉండాలని డ్రైవింగ్ చేసే



సమయంలో జాగ్రత్త వహించాలని మన అజాగ్రత్త వలన ఎదురుగా వచ్చే వాహనంపై కూడా ఉంటుందని, ఇంటి పెద్ద లేకపోతే ఇంట్లో నివసించే వారి పరిస్థితి ఆర్థికంగా మానసికంగా చాలా బాధాకరంగా ఉంటుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సహాయక మోటారు వాహనముల తనిఖీ అధికారి రజిని, పిల్లలచే మరియు బస్టాండ్ ఆవరణలో ఉన్న పెద్దవారితో,వాహనము నడుపు సమయములో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మెలకువలు తప్పనిసరిగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ మెంబర్ సంగీతం శ్రీనాథ్ మరియు పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాఠశాల కరస్పాండెంట్ 200 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో నామినేషన్ సందడి

**తొలి రోజే 24 మంది కౌన్సిలర్ అభ్యర్థుల దాఖలాలు**

**మున్సిపల్ కార్యాలయం వద్ద కిటకిటలాడిన వాతావరణం**




**సుల్తానాబాద్ జనవరి 28 (ప్రజా జ్యోతి):**
సుల్తానాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ బుధవారం ప్రారంభమవడంతో పట్టణంలో ఒక్కసారిగా రాజకీయ వేడి పెరిగింది. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ చేపట్టగా, తొలి రోజే 24 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేయడం గమనార్హం. వివిధ రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా బరిలోకి దిగడంతో ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారింది.నామినేషన్ కేంద్రం వద్ద ఉదయం నుంచే అభ్యర్థులు, పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. మున్సిపల్ కార్యాలయం పరిసర ప్రాంతాలు నినాదాలు, జెండాలు, అభ్యర్థుల మద్దతుదారుల హడావుడితో కిటకిటలాడాయి. పోలీసు బందోబస్తు మధ్య నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగింది.వార్డు వారీగా చూస్తే 6వ వార్డు నుంచి భాకం సాయికిరణ్, 5వ వార్డు నుంచి గరిగె శోభారాణి, 4వ వార్డు నుంచి బిరుదు సమత, 12వ వార్డు నుంచి దున్నపోతుల లలిత నామినేషన్లు దాఖలు చేశారు. 1వ వార్డు నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పసెడ్ల సమత, 2వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గాజుల రాజమల్లు తమ నామినేషన్లు సమర్పించి అధికారికంగా పోటీలో నిలిచారు.అదేవిధంగా కీలకమైన 13వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఉస్తేం రవీందర్, కాంగ్రెస్ అభ్యర్థిగా సిద్ధ తిరుపతి నామినేషన్లు వేశారు. 14వ వార్డులో బీజేపీ అభ్యర్థిగా మేకల రాణి, కాంగ్రెస్ అభ్యర్థిగా వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ పోటీకి దిగారు. ఇప్పటికే ఈ వార్డుల్లో త్రిముఖ పోటీ ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.నామినేషన్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. పార్టీ నేతలు వ్యూహాత్మకంగా అభ్యర్థులను రంగంలోకి దింపుతుండటంతో పాటు, స్వతంత్ర అభ్యర్థులూ పెద్ద సంఖ్యలో పోటీలోకి వచ్చే పరిస్థితి కనిపిస్తోంది.రానున్న రోజుల్లో నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణల అనంతరం అసలైన ఎన్నికల సమీకరణాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది. ఈ ఎన్నికలతో సుల్తానాబాద్ మున్సిపల్ రాజకీయాలు మరింత ఉత్కంఠభరితంగా మారనున్నాయి.

# అతికం రాజశేఖర్ గౌడ్ ని ఘనంగా సత్కరించిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్ జనవరి 28( ప్రజాజ్యోతి ):**
తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన అతికం రాజశేఖర్ గౌడ్ న్యాయవాది ని శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" డా.వి.నరేందర్ రెడ్డి సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు సభ్యుల సంక్షేమానికై చేపట్టే పలు కార్యక్రమాలకు చేయూతనిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట న్యాయవాది ఆడెపు దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మీర్జంపేటలో జంపన్న విగ్రహ ప్రతిష్ట



కాల్వ శ్రీరాంపూర్ జనవరి 28 (ప్రజా జ్యోతి): కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట గ్రామంలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ వనదేవతల వద్ద జంపన్న విగ్రహ ప్రతిష్ట ను మేడారం కోయ పూజారి ఈసం అమ్మయ్య విగ్రహ ను బుధవారం రోజున చేపట్టారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోచల శైలజ సదానందం అభివృద్ధి కమిటీ చైర్మన్ గూడెం జనార్దన్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ ఉయ్యాల అశోక్ మాజీ సర్పంచ్ నాగార్జున్ రావు. .సభ్యులు టెక్కర్ల రాజమల్లు మహేందర్ బొం గోని..,చిరంజీవి. మామిడి ..హరి బండ దేవేందర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా పోచమ్మ బోనాలు



కొనరావుపేట: జనవరి.28(ప్రజా జ్యోతి): కోనరావుపేట మండలం శివంగలపల్లి గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవం సందర్భంగా బుధవారం రోజున పోచమ్మ బోనాలు నిర్వహించారు మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని పురవీధుల నుండి తిరుగుతూ పోచమ్మ ఆలయానికి వెళ్లి మొక్కులు మొక్కి నైవేద్యాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబటి చైతన్య శేఖర్, పాలకవర్గం ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 57వ డివిజన్ సిపిఐ అభ్యర్థి లత శ్రీ కసిరెడ్డి

### నామినేషన్ దాఖలు

కరీంనగర్ టౌన్, జనవరి 28 (ప్రజాజ్యోతి): కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 57వ డివిజన్ కార్పొరేటర్ సిపిఐ అభ్యర్థిగా బుధవారం లత శ్రీ కసిరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో నగరంలోని గణేష్ నగర్,దోభివాడ ప్రాంతానికి సంబంధించిన 57వ డివిజన్ లో సిపిఐ అభ్యర్థి గా లత శ్రీ కసిరెడ్డి పోటీ చేస్తున్నారు. డివిజన్ ప్రజలు ఆదరించి, ఆశ్వర్వదించి కార్పొరేటర్ గా గెలిపిస్తే డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని లత శ్రీ తెలిపారు.



# రెండేళ్లలోనే వెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు

**-మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి-విజయమే లక్ష్యంగా కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలి**

**-మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు**



సుల్తానాబాద్ జనవరి 28 ( ప్రజా జ్యోతి ): మున్సిపాలిటీల సర్వతోముఖాభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధించేలా ప్రతి ఒక్క కార్యకర్త అంకితభావంతో పని చేయాలని మున్సిపల్, పార్లమెంట్ ఎన్నికల ఇన్?చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పిలుపునిచ్చారు.బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పిటిసి ఐల రమేష్ తన భారీ అనుచరగణంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ముందుగా పట్టణంలో ద్విచక్ర వాహనాలతో మహిళలు, యువకులు బాణాసంచా పేలుస్తూ నిర్వహించిన భారీ ర్యాలీ యశోద--నరహరి ఫంక్షన్ హాల్ వరకు సాగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాల కాలంలో పెద్దపల్లి మున్సిపాలిటీలో రూ.63 కోట్లు, సుల్తానాబాద్ మున్సిపాలిటీలో రూ.15 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రూ.53 కోట్లతో ఆసుపత్రి నిర్మాణం, రూ.80 కోట్లతో నూతన కోర్టు భవనం, వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. రానున్న రోజుల్లో రూ.21.5 కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచామని పేర్కొన్నారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే విజయ రమణారావు నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు. కేవలం రెండేళ్లలోనే పెద్దపల్లికి నాలుగు పోలీస్ స్టేషన్లు తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యేదేనని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. సుల్తానాబాద్ చెరువు ప్రాంతాన్ని రూ.8 కోట్లతో మినీ ట్యాంక్?బండ్?గా అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే చేసిన కృషిని గుర్తు చేశారు.టూరిజం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. రామగిరి కొండలు సహా అనేక చారిత్రాత్మక కట్టడాలు ఉన్నాయని, వాటి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. గత పాలకులు ప్రాంత అభివృద్ధిని విస్మరించగా, ప్రస్తుత ఎమ్మెల్యే అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నారని అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని, గెలుపు గుర్రాలకే టికెట్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఆశావాహులు ఎవరూ నిరాశ చెందవద్దని, మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నామినేటెడ్ పదవులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను చెల్లిస్తూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, రానున్న ఐదేళ్లు కాంగ్రెస్?దే అధికారమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు మినుపాల ప్రకాశ్ రావు, ఈర్ల స్వరూప, సారయ్య గౌడ్, సాయిరి మహేందర్, ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్ చీకట్ల ముండయ్య, శ్రీగిరి శ్రీనివాస్, వేగోళం అబ్బయ్య గౌడ్, బిరుదు సమత కృష్ణ, ఊట్ల వరప్రసాద్, ముత్యాల రవీందర్, కందుకూరి ప్రకాశ్ రావు, పెగడ పరుశురాములు, గరిగే శ్రీనివాస్, తొర్రి కొండ ప్రభాకర్, గాదాసు రవీందర్, కరుణాకర్, చింతల సునీత రాజు తదితరులు, పెద్ద సంఖ్యలో మహిళలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# వెంకయ్యగుట్ట నుంచి సమ్మక్క ఆగమనం



శంకరపట్నం, జనవరి 28 (ప్రజాజ్యోతి): కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో వనదేవతల ఆరాధ్య దైవమైన సమ్మక్క--సారక్క జాతర భక్తిశ్రద్ధలతో ప్రారంభమవుతోంది. గుడి, గోపురం, అర్చనలేని ఈ మహాజనుల జాతర నమ్మకమే ఆధారంగా కొనసాగుతూ భారతీయ సనాతన ధర్మానికి ప్రతీకగా నిలుస్తోంది.బుధవారం సాయంత్రం గ్రామం నుంచి సారలమ్మ గద్దెకు అమ్మవారిని తీసుకురానున్నారు. ఈ నెల 29న వెంకయ్యగుట్ట నుంచి సమ్మక్క తల్లి గ్రామానికి ఆగమనం జరుగనుంది. 30న భక్తులు తమ మొక్కులు చెల్లించుకోనుండగా, 31న అమ్మవార్ల వనప్రవేశంతో జాతర ముగియనుంది.నమ్మకమే దైవంగా భావించే ఈ జాతరకు శంకరపట్నం పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు.

## ఎల్లారెడ్డిపేటలో మండల స్థాయి సీఎం కప్ నిర్వహించబడును

### ఎంపీడీవో సత్తయ్య చారి



ఎల్లారెడ్డిపేట జనవరి 28( ప్రజాజ్యోతి ): ఎల్లారెడ్డిపేట మండల సర్పంచలకు, ప్రజాప్రతినిధు లకు తెలియజేయునది మండల కేంద్రంలో ఈ నెల 30 ,31వ తేదీలలో మండల స్థాయి సీఎం కప్పు నిర్వహించబడుతుందని ఇట్టి టోర్నమెంటులో కబడ్డీ వాలీబాల్ అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించడం జరుగుతుంది. మీ గ్రామ లో ఉన్నటువంటి క్రీడాకారులను 30వ శుక్రవారం ఉదయము 10 గంటల వరకు ఎల్లారెడ్డిపేట గ్రామంలోని క్రీడా ప్రాంగణం లోకి తీసుకు రాగలరు. వాలీబాల్ అండర్ ,కోకో 18, కబడ్డీ 18 ఏబో అథ్లెటిక్స్ ఎంపీడీవో సత్తయ్య చారి ఎంఈఓ కృష్ణ హరి తెలిపారు.

# చొప్పదండి మున్సిపల్ పై గులాబీ జెండా ఎగురవేస్తాం

- మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్
- బిఆర్ఎస్ కార్యకర్తలు సమన్వయంతో విజయ దంక మ్రోగించాలి
- బిఆర్ఎస్వి విభాగం రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు తుంగ బాలు

**చొప్పదండి, జనవరి 28(ప్రజాజ్యోతి):** అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న మునిసిపల్ ఎన్నికల్లో నియోజకవర్గం లోని ఏకైక మునిసిపాలిటీ చొప్పదండి మునిసిపాలిటీ పై గులాబీ జెండాను ఎగురవేస్తాం అని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పేర్కొన్నారు. చొప్పదండి పట్టణంలో బుధవారం పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు సంపత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా బి ఆర్ ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్నిప్రారంభించారు. చొప్పదండి మున్సిపల్ లో కార్యకర్తలు సమన్వయంతో, ఏకతాటిగా కలిసిపోయి 14 వార్డులలో అభ్యర్థుల గెలుపును లక్ష్యంగా చేసుకొని వారిని గెలిపించే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి తెలంగాణ రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు తుంగబాలు లు పిలుపునిచ్చారు. పట్టణంలో పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ తో కలిసి కార్యకర్తలను ఉద్దేశించి గెల్లు శ్రీనివాస్ యాదవ్, తుంగ బాలు మాట్లాడుతూ ఈ మున్సిపల్ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకమైనవని, ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని అప్పుడే అన్ని స్థానాల్లో అభ్యర్థులు గెలిచేందుకు అవకాశం ఉంటుందన్నారు. పార్టీ కార్యకర్తలే అభ్యర్థుల గెలుపు బాటను నిర్ణయిస్తారని, కార్యకర్తల కృషి వాళ్లే పార్టీ అభ్యర్థులు గెలుపొందేందుకు అవకాశం ఉంటుందని, అందుకోసం ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు సైనికుని వలె పనిచేసి చొప్పదండి మున్సిపల్ పై గులాబీ జెండాను



ఎగురవేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని, కార్యకర్తలు అధైర్యపడవద్దని తప్పకుండా ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రేవెల్లి సర్పంచ్ బందారపు అజయ్ కుమార్ ,మాజీ జెడ్పిటిసిలు మాచర్ల సౌజన్యవినయ్ కుమార్, సాంబయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ చుక్కారెడ్డి, మాజీ విండో చైర్మన్ మినుపాల తిరుపతిరావు, మాజీ కౌన్సిలర్లు కొత్తూరు మహేష్, మాధురి శ్రీనివాస్, నలుమాచు రామకృష్ణ, రాగంపేట సర్పంచ్ మామిడి రాజేశం, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి అజ్జు, ఎండి జహీర్, నాయకులు మావురం మహేష్, పోరండ్ల నితీష్, పెద్దెల్లి అనిల్, నరేష్ రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**చొప్పదండి, జనవరి 28 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మున్సిపాలిటీల్లో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే బుధవారం పరిశీలించారు.నామినేషన్ల స్వీకరణ కేంద్రాల్లో ఏర్పాట్లను పర్యవేక్షించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. హెల్ప్ డెస్క్ వద్ద అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయాలన్నారు. ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, శాంతియుత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించాలని వెను వెంటనే టీ పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. చొప్పదండి మున్సిపల్ పరిధిలోని వార్డు స్థానాలకు దాఖలైన 10 నామినేషన్ ల వివరాలను ఎన్నికల




సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎన్నికల పరిశీలకులు జితేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మేనేజర్ ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా క్లెయిమ్ చెక్కు అందజేత

**జమ్మికుంట, జనవరి28( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట ఆర్థిక అక్షరాస్యత కేంద్రం , వావిలాల సర్పంచ్ కొండ అర్జున్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా పథకం కింద రూ.2 లక్షల చెక్కును నామినీ సుంకిశాల గోపాల్ రావు కి అందజేశారు.. రిజర్వ్ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్స్ బీసీ సహకారంతో సర్పంచ్ అర్జున్ చేతుల మీదుగా చెక్కు అందజేశారు. గతంలో ఖాతాదారులైన సుంకిశాల



సమర్పించారు. దాంతో తక్షణమే నామినీకి రూ.2 లక్షల బీమా మొత్తం మంజూరైంది.. ఈ సందర్భంగా నామినీ సుంకిశాల గోపాల్ రావు, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లకు, యూనియన్ బ్యాంకు బీసీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి

మాలతీ జమ్మికుంట ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ద్వారా కేవలం రూ. 436 ప్రీమియంతో వావిలాల యూనియన్ బ్యాంకులో ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా పథకంలో నమోదు చేయించింది. అనారోగ్య కారణాలతో మాలతీ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే జమ్మికుంట ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సిబ్బంది, బీసీ కలిసి ఆ చనిపోయిన వ్యక్తి యొక్క అవసరమైనపత్రాలను నామినీ ద్వారా బ్యాంకులో ఒక్కరు బ్యాంక్ లో వుండే ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు.. ఈ భీమా పథకాలు కుటుంబానికి అనుకోని పరిస్థితుల్లో ఆర్థిక భరోసా కల్పిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వావిలాల యూనియన్ బ్యాంకు సిబ్బంది బీసీ రాంప్రశాంత్, జమ్మికుంట ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సిబ్బంది మణికంఠ్, పవన్, ప్రసన్న, వావిలాల సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.

# టీఆర్పీ పార్టీలోకి జర్నలిస్ట్ తొగరి కరుణాకర్



**వేములవాడ,జనవరి, 28:(ప్రజాజ్యోతి).** బిసిల హక్కుల సాధనకై ఏర్పడ్డ తెలంగాణ రాజ్యాధికార పార్టీ మున్సిపల్ ఎలక్షన్ గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్థాపించిన తెలంగాణ రాజ్యాధికారపార్టీలోకి,వేములవాడకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ తొగరి కరుణాకర్ ను ఆ పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి రజిని కుమార్ యాదవ్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర మల్లేశం గౌడ్ పార్టీలోకి సాధారంగా కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ కార్యాలయంలో ముఖ్య నేతల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రజినికుమార్ యాదవ్ మాట్లాడుతూ బిసిల హక్కుల కోసం ఏర్పడ్డ ఏకైక పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అని తెలిపారు.. సిరిసిల్ల 39 వార్డుల్లో, వేములవాడ 28 వార్డుల్లో పార్టీ తరుపున అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మల్లేశం గౌడ్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో మున్సిపల్ ఎలక్షన్ లలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరుపున పోటీ చేయాలనీ అనుకున్నవారు జిల్లా పార్టీ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. అలాగే వేములవాడ పట్టణంలోని అన్ని వార్డులలో అభ్యర్థులు పోటీ చేసేవారికి పార్టీ బి ఫార్మ్ ఇస్తామని, వేములవాడ పట్టణంలో కరుణాకర్ ను సంప్రదించాలని పేర్కొన్నారు. వేములవాడ పట్టణం తరుపున నియామకం అయిన తొగరి కరుణాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరుపున వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులు గట్టి పోటీ ఇవ్వాలని, ఎవరైనా పార్టీ తరుపున పోటీ చేయాలనీ అనుకుంటే జిల్లా పార్టీ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అఖిల్ పాషా, సిరిసిల్ల నాయకులు మల్లేష్, వేములవాడ నాయకులు కోరేపు అనిల్, లాల శేఖర్, దుర్గ ప్రసాద్, శేఖర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా మున్సిపల్ ఎన్నికలు



**వేములవాడ, జనవరి, 28:(ప్రజాజ్యోతి).** ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు విధిగా పాటించాలివేములవాడ మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్మున్సిపల్ఎన్నికలుపారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమఅగ్రవాల్,తెలిపారు.వేములవాడ,మున్సిపల్,కార్యాల యంలోని నామినేషన్ కేంద్రాన్ని కలెక్టర్ బుధవారంపరిశీలించారు. మున్సిపల్పరిధిలోని28వార్డులకుపదిమందిఆర్వోలతోపాటు,అస్టెంట్ ఆర్వోలను నియమించినట్లు చెప్పారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకుట్రైనింగ్ఇచ్చినట్లుతెలిపారు.. నామినేషన్ వేయడానికి వచ్చే అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయడానికి హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశామన్నారు... నామినేషన్ వేసే అభ్యర్థులకు ఎలాంటి సందేహాలు ఉన్న హెల్ప్ డెస్క్వద్దనివృత్తిచేసుకోవచ్చన్నారు.నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు ప్రతిపాదకుడు, మరో ఇద్దరిని మాత్రమే నామినేషన్ కేంద్రంలోకి అనుమతిస్తారని చెప్పారు.

# సుద్దాల హెల్త్ సబ్ సెంటర్ సందర్శన

**జిల్లా వైద్య అధికారి డా:రజిత**



**కొనరావుపేట:జనవరి.28(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలం సుద్దాల హెల్త్ సబ్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా: రజిత ,సందర్శించారు ఈ సందర్భంగా రికార్డులు తనిఖీ చేసి సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా సిబ్బంది పని చేయాలని సూచించారు ఇందులో డా: చిరంజీవి, ఎం ఎల్ హెచ్ పి సిహెచ్ఓ బాలచంద్రం, కవిత ,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# దీతం లో కొనసాగుతున్న చేరికలపర్వం రాజు



**వేములవాడ, జనవరి, 29:(ప్రజాజ్యోతి).** వేములవాడ పట్టణానికి చెందిన 14వార్డు నుండి నిమ్మశెట్టి రాజు. బిఆర్ఎస్పార్టీకండువానువేములవాడనియోజకవర్గ,ఇన్చార్జ్,చెల్మెడ.లక్ష్మీ నరసింహారావు,చేతులమీదుగా,కండువాకప్పుకున్నారు.కాంగ్రెస్అధికారంలోకి వచ్చి ప్రజలకు చేసింది ఏంలేదని.10 ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని.. అభివృద్ధి కేవలం టిఆర్ఎస్ తోనే సాధ్యమని నమ్మి పార్టీలోకి చేరామన్నారు.. దాదాపు 200 మంది యువకులతో నిమ్మచెట్టి రాజు పార్టీలో చేరగా వారికి చెల్మెడ గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఏసిపి మాధవి

**జమ్మికుంట,జనవరి28 ( ప్రజాజ్యోతి ) :** జమ్మికుంట మున్సిపాలిటీ లో నామినేషన్ కేంద్రాలను హుజురాబాద్ ఏసిపి మాధవి పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ,భద్రత ఏర్పాట్లపై అడిగి ఆమె తెలుసుకున్నారు .ఎన్నికల నిబంధనలు పగడ్బందీగా అమలు చేయాలని అభ్యర్థులకు ,ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు .ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆయాజ్, జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్, ఎస్సై సతీష్, నాగరాజు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# నిబంధనల ప్రకారం నామినేషన్ ప్రక్రియ

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్**



**జమ్మికుంట, జనవరి 28 (ప్రజాజ్యోతి):** ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, నామినేషన్ ఫారాలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆయా వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకుని, వెంటవెంటనే రోజు వారీగా టీ.పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, వారి సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. ఈ నెల 30వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని సూచించారు. నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలన జరిపేలా అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. కలెక్టర్ వెంట జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్, హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ ఉన్నారు.



# జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ఎంపిక

**చొప్పదండి ,జనవరి 28 (ప్రజాజ్యోతి):** మహారాష్ట్ర, నాందేడ్ లో ఈనెల 29 నుండి జరిగే ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి నెట్ బాల్ (అండర్ 14 ) విభాగంలో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర బాలుర, బాలికల జట్లకు చొప్పదండి జెడ్ పి హెచ్ ఎస్ (బాలురు) విద్యార్థులు పిట్టల మమత, బండ ప్రవీణ్ కుమార్ ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి తెలిపారు. ఈ విద్యార్థులు ఈ నెల 16 తేదీన ఖమ్మంలో జరిగిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్ల తరఫున పాల్గొని చక్కటి ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. జాతీయస్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థులను, వీరికి శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె. కృష్ణ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, ఎస్సీ సంక్షేమ హాస్టల్ వార్డెన్ ఏ. సత్యనారాయణ అభినందించారు. క్రీడలను



ప్రోత్సహిస్తు జాతీయ, రాష్ట్ర క్రీడాకారులను తయారు చేస్తు చొప్పదండి మండలానికి పేరు తెస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ కె కృష్ణను, విద్యార్థులను మండల విద్యాధికారి ( మండల ఎస్జీఎఫ్ చైర్మన్) పి. మోహన్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఎన్నికల కేంద్రాలను తనిఖీ చేసిన సిపి గౌష్ ఆలం

**జమ్మికుంట, జనవరి 28 ( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో త్వరలో జరగనున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గారు నేడు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు మరియు కౌంటింగ్ కేంద్రాలను ఆయన వ్యక్తిగతంగా పరిశీలించారు.. హుజురాబాద్, జమ్మికుంట పురపాలక సంఘ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి, అక్కడ కల్పించిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, జమ్మికుంట డిగ్రీ మరియు పీజీ కళాశాలల్లో ఏర్పాటు చేయబోయే కౌంటింగ్ కేంద్రాలను, బ్యాలెట్ బాక్సుల భద్రత కోసం కేటాయించిన స్ట్రాంగ్ రూమ్‌లను సిపి గారు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద నిరంతరం నిఘా ఉంచాలని,




బందోబస్తు విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని సూచించారు.. ఈ పర్యటనలో సిపితో పాటు ఏసీపీ మాధవి, జమ్మికుంట ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ గౌడ్, హుజురాబాద్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు..

# పర్యావరణ ప్రేమికుడు దుంపెన రమేష్ కు ఆత్మీయ సన్మానం

**ఎల్లారెడ్డిపేట జనవరి 28 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఇటీవల ఇండియన్ ఐకాన్ స్ఫూర్తి పురస్కారం అవార్డు గ్రహీత పర్యావరణ ప్రేమికుడు దుంపెన రమేష్ కు కాంగ్రెస్ పార్టీజిల్లా కార్యదర్శి వంగా గిరిధర్ రెడ్డి ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, వార్డు సభ్యుడు అంతర్పుల గోపాల్ ,సాన రవి, ఆత్మీయ సన్మానం చేశారు.



# రంజాన్ మాసం సందర్భంగా అన్ని సౌకర్యాలు కల్పించాలి

## అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**కరీంనగర్ బ్యూరో, జనవరి 28( ప్రజాజ్యోతి):** వచ్చే నెల 17 నుండి రంజాన్ మాసం ప్రారంభమవుతున్న దృశ్య జిల్లాలోని మసీదులు, ఈద్గాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సంబంధిత అధికారులను ఆదేశించారు.రంజాన్ మాసం ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో అడిషనల్ కలెక్టర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. సామూహిక నమాజ్ చేసే ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తాగునీరు తదితర మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. మసీదుల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, దోమల సమస్య రాకుండా ఫాగింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. రంజాన్ పర్వదినం నేపథ్యంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని, వీధిలైట్లు మరమ్మతులు ఉన్నచోట కొత్తవి అమర్చాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ప్రార్ధన ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు.ప్రార్ధన సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని




ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు. నగరంలో రద్దీ ఎక్కువగా ఉండే చోట ఉన్న ప్రార్థనా మందిరాల వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని ఏసీపీకి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డిఓ మహేశ్వర్, అడిషనల్ డిసిపి వెంకటరమణ, మున్సిపల్, ట్రాఫిక్, పోలీస్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైబ్రరీ సాఫ్ట్వేర్ తో ఆధునీకరణ

**కరీంనగర్ టౌన్, జనవరి 28( ప్రజాజ్యోతి):** శాతవాహన విశ్వవిద్యాలయంలోని సెంట్రల్ లైబ్రరీలో ఈరోజు ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ కొత్త సాఫ్ట్వేర్ను ప్రారంభించారు. లైబ్రరీ ఆధునీకీకరణలో భాగంగా ఈ సాఫ్ట్వేర్ను కోహను తీసుకున్నామని ఇది లైబ్రరీ మేనేజ్మెంట్ సిస్టంలో భాగమని ఈ సాఫ్ట్వేర్ అంతర్జాల ఆధారంగా పనిచేస్తుందని విశ్వవిద్యాలయ వెబ్ సైట్ లోని లాగిన్ ద్వారా ప్రతి విద్యార్థి లైబ్రరీలో ఉన్న పుస్తకాల సంఖ్యను చూసి వాటిని అరువు తీసుకోవడానికి తిరిగి ఇవ్వడానికి ఉపయోగించవచ్చని, పుస్తకాలను, జర్నల్స్ ని అంతర్జాలం ఆధారంగా (ఆన్లైన్ పబ్లిక్ ఆక్సిస్ క్యాటలాగ్) చూసుకొని విద్యార్థులు చదువుకోవచ్చని, ఇది చాలా సౌకర్యంగా ఉండటమే కాకుండా ప్రపంచంలోని నాలెడ్జ్ అంతా లైబ్రరీ గుప్పిట్లో పొందడానికి వీలవుతుందన్నారు. విద్యార్థులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకొని లబ్ధి పొందాలని,




జ్ఞాన సముపార్జనలో చాలా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓ.ఎస్.డి టు విసి డాక్టర్ హరికాంత్, సెంట్రల్ లైబ్రరీ ఇంచార్జి డా. నమ్రత, లైబ్రరీ అసిస్టెంట్ గీత, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. పద్మావతి, జూస్పాల్ లైబ్రరీ రికార్డు అసిస్టెంట్, విశ్వవిద్యాలయ సిస్టం అడ్మినిస్ట్రేటర్ జ్ఞానేశ్వర్, లైబ్రరీ ఉద్యోగులు, శ్రీ గాయత్రి టెక్నాలజీస్ అసోసియేట్స్ జి వి గుప్తా పాల్గొన్నారు.

# కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలకు కీలుబొమ్మలా రాష్ట్ర ఎన్నికల కమీషన్

## మాజీ మేయర్ సర్దార్ రవీందర్

**కరీంనగర్ టౌన్,జనవరి 28( ప్రజాజ్యోతి):** రాష్ట్ర ఎన్నికల కమిషన్ కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలకు కీలుబొమ్మలా వ్యవహరిస్తోందని మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ఆరోపించారు.బుధవారంకరీంనగర్లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడారం సమ్మక్క--సారలమ్మ మహా జాతర రోజుల్లోనే మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ నిర్వహించడం గిరిజనులపై చిన్నచూపేనని .జనవరి 28 నుంచి నామినేషన్లు, ఫిబ్రవరి 11న పోలింగ్, 13న ఫలితాలు ప్రకటిస్తున్నట్లు షెడ్యూల్ విడుదల చేయడంపై అభ్యంతరం తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన కుంభమేళా అయిన మేడారం జాతరకు లక్షలాది మంది హాజరవుతారని, ఇలాంటి సమయంలో



ఎన్నికల ప్రక్రియ సరికాదన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలకు కీలుబొమ్మలా వ్యవహరిస్తోందని విమర్శించారు. జాతర ముగిసిన తర్వాత షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా, గిరిజనులు, బడుగు బలహీన వర్గాలు పోటీ చేయకుండా అడ్డుకునే కుట్రగా భావించాల్సి వస్తుందన్నారు. భవిష్యత్తులో పండుగల సమయంలో ఎన్నికలు నిర్వహించవద్దని సూచించారు.

# 31 నుండి 02 వరకు సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు

**రామగిరి, జనవరి 28 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండల పరిధిలో సీఎం కప్ క్రీడా పోటీలను మండల స్థాయిలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ పోటీలు తేది 31-01-2026 నుండి 02-02-2026 వరకు రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీలో గల మంథని జేఎన్టీయూహెచ్ కళాశాల క్రీడా మైదానంలో జరగనున్నట్లు రామగిరి ఎంపీడీవో శైలజారాణి తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, యువత, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేర్లను ఆన్?లైన్?లో నమోదు చేసుకుని క్రీడా పోటీల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సీఎం కప్ పోటీల్లో కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్ వంటి విభాగాల్లో వివిధ వయస్సు వర్గాల వారికి పోటీలు నిర్వహించనున్నారు. కబడ్డీ విభాగంలో సీనియర్ పురుషులకు 85 కేజీల లోపు, మహిళలకు 75 కేజీల లోపు బరువు పరిమితి విధించారు. కోకో, వాలీబాల్ జూనియర్ విభాగాల్లో 01-01-2008 తర్వాత జన్మించిన వారు అర్హులుగా తెలిపారు. అథ్లెటిక్స్ విభాగంలో అండర్--14, అండర్--16, అండర్--18, అండర్--20, అలాగే సీనియర్ పురుషులు, మహిళలకు పలు రన్నింగ్, జంపింగ్, త్రోయింగ్ ఈవెంట్లు నిర్వహించనున్నారు. చిన్నారుల కోసం ట్రయాత్లాన్, కిడ్స్ జావలిన్ వంటి ప్రత్యేక ఈవెంట్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీలు గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు, యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. అర్హత కలిగిన క్రీడాకారులందరూ తప్పకుండా పేర్లను నమోదు చేసుకొని ఈ పోటీల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.౹

# మండల విద్యాధికారికి ఆత్మీయ సన్మానం



**ఎల్లారెడ్డిపేట జనవరి 28 (ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఉత్తమ మండల విద్యాధికారిగా శ్రీకృష్ణ హరి కలెక్టర్ చే అవార్డు అందుకున్న సందర్భంగా మండలంలోని క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ మండల వనరుల కేంద్ర సిబ్బంది కలిసి ఆత్మీయ సన్మానం చేశారు. కార్యక్రమంలో సిఆర్పి లో జల్లి చంద్రయ్య ,ఉపేందర్, శ్రీనివాస్, రాజు, లావణ్య ,రోషిని, రమేష్ పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట అడవుల్లో చిరుత సంచారం

**ఎల్లారెడ్డిపేట జనవరి 28 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని అటవీ గ్రామాల ప్రాంతాలకు ఉన్నతాధికారుల ఆదేశాలతో పంట పొలాలకు వెళ్లే వారి గుంపులు గుంపులుగా వెళ్లాలి. సాయంత్రం తొందరగా ఊర్లోకి వచ్చే విధంగా చూడాలని దేవుని గుట్ట తండా, గుండారం తిమ్మాపూర్ బాక్రుపల్లి తండాలో మద్దిమల్ల తండా గుంట పెల్లి చెరువు తండా ,అల్మాస్పూర్ అటవీ ప్రాంతంలో చిరుత సంచారిస్తుందని వ్యవసాయదారులు రైతులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



# జమ్మికుంట 6వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీపతి స్వర్ణలత నరేష్ నామినేషన్

**హౌసింగ్ బోర్డ్ కాలనీ అభివృద్ధే ప్రధాన లక్ష్యం**

**10 సంవత్సరాలుగా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి**

**మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం: స్వర్ణలత - నరేష్**



జమ్మికుంట, జనవరి28( ప్రజాజ్యోతి ): జమ్మికుంట మున్సిపాలిటీలోని 6వ వార్డుకు కాంగ్రెస్ పార్టీ తరఫున అభ్యర్థిగా శ్రీపతి స్వర్ణలత – నరేష్ బుధవారం అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన అనంతరం మొదటి రోజే ఆమె నామినేషన్ వేయడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమెకు మద్దతుగా నిలిచారు.నామినేషన్ అనంతరం శ్రీపతి స్వర్ణలత నరేష్ మాట్లాడుతూ, హౌసింగ్ బోర్డ్ కాలనీ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పని చేస్తున్నానని తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేశానని చెప్పారు.ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే తన రాజకీయ జీవితం లక్ష్యమని ఆమె అన్నారు. మరోసారి అవకాశం ఇస్తే, హౌసింగ్ బోర్డ్ కాలనీతో పాటు 6వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.హౌసింగ్ బోర్డ్ కాలనీ 6వ వార్డు ప్రజలతో పాటు తన ఆడబిడ్డల ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తొలి రోజే నామినేషన్ వేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ ఎన్నికల్లో వార్డు ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ 'చేతి' గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు.సదా వార్డు ప్రజల సేవలో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ముందుండేలా పని చేస్తానని శ్రీపతి స్వర్ణలత – నరేష్ స్పష్టం చేశారు.

# పారమిత వరల్డ్ స్కూల్ లో "స్థవన్" వీడ్కోలు వేడుకలు




కరీంనగర్ టౌన్, జనవరి 28( ప్రజాజ్యోతి): కరీంనగర్‌లోని అల్గునూర్ పారమిత వరల్డ్ స్కూల్‌లో సీబీఎస్ఈ పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం "స్థవన్" పేరుతో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ ఏం. శ్రీకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ డా. ప్రసాద్ రావు విద్యార్థులు నైతిక విలువలు, క్రమశిక్షణతో భవిష్యత్తులో సవాళ్లను ఎదుర్కొని సమాజంలో ఉన్నత స్థానం సంపాదించాలని సూచించారు. రాబోయే బోర్డు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి విద్యాసంస్థకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.9వ తరగతి విద్యార్థుల నృత్య ప్రదర్శనలు కార్యక్రమానికి ఆకర్షణగా నిలిచాయి. డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పీడిత వర్గాల పోరాటానికి సమ్మక్క-సారలమ్మలే స్ఫూర్తి

**సమత ఫౌండేషన్ చైర్మన్ డా. మార్షల్ దుర్గం నగేష్**

**కళాకారుడు పొట్టాల నాగరాజుకు ఘన సన్మానం**



ఎన్టీపీసీ, (ప్రజాజ్యోతి), జనవరి 28: సమ్మక్క--సారలమ్మల వీరోచిత పోరాటం కేవలం ఒక వర్గానికో, ప్రాంతానికో పరిమితమైంది కాదని, అది సమస్త పీడిత ప్రజల ఆత్మగౌరవ పోరాటానికి వెలుగు దివ్వె వంటిదని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సమత ఫౌండేషన్ చైర్మన్ డా. మార్షల్ దుర్గం నగేష్ స్పష్టం చేశారు. బుధవారం ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలోని సమత గ్రంథాలయంలో 'సమ్మక్క--సారలమ్మ' జీవిత గాథను పాటల రూపంలో మలచిన మంచిర్యాల జిల్లా కళాకారుడు పొట్టాల నాగరాజును సమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డా. నగేష్ మాట్లాడుతూ.. నాటి గిరిజన వీరవనితల త్యాగాలను, అన్యాయంపై వారు సాగించిన సమరాన్ని నేటి తరానికి పాటల ద్వారా అందించడం గొప్ప పరిణామమన్నారు. సాంస్కృతిక మాధ్యమాలు ప్రజలను చైతన్యవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని, నాగరాజు వంటి కళాకారులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న మాట్లాడుతూ.. ప్రజా పోరాటాలను సాంస్కృతిక రూపంలోకి తీసుకురావడం ద్వారా ఆ చరిత్ర చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్, దుర్గం వెంకట నరసయ్య, సర్పంచ్ జాడీ లోకేష్, , సింగర్ చందు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



కరీంనగర్ టౌన్, జనవరి 28( ప్రజాజ్యోతి): మాజీ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో 48వ డివిజన్ కు చెందిన సంద స్వప్న- అశోక్ వారి అనుచరులు 50 మందితో కలిసి మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వీరికి ఎమ్మెల్యే గంగుల పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూబిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ నాయకత్వంలో నగరం ఎంతగానో అభివృద్ధి చెందిందని.. ఈ రెండేళ్ల కాంగ్రెస్ , బిజెపి ప్రభుత్వాల పాలనలో కరీంనగర్ ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని. కరీంనగర్ అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ ద్వారానే అభివృద్ధి చెందుతుందని .. మాజీమంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ నాయకత్వంలో పనిచేయాలని పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే నివాసంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, కొత్తపెల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్,మాజీ కార్పొరేటర్లు తుల బాలయ్య, బోనాల శ్రీకాంత్, కచ్చు రవి, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, నాయకులు మిడిదొడ్డి నవీన్, డివిజన్ వాసులు అభిషేక్ , శ్రావణ్, స్వప్న లతోపాటు డివిజన్ వాసులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బిజెపిని బండకేసి కొట్టండి

**కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

కరీంనగర్ టౌన్, జనవరి 28 (ప్రజాజ్యోతి): కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపిని ప్రజలంతా బండకేసి కొట్టాలని వారితో ఏ పని కాదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ లో ఏ పని కావాలన్నా కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.బుధవారం రాత్రి కరీంనగర్లోని 9వ డివిజన్ కోతిరాంపూర్ లో పడిశెట్టి వసంత లక్ష్మి భూమయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని రాజేందర్రావు ప్రారంభించారు. బీఆర్ఎస్ మహిళా నాయకులు కాళిదాసు రేణుక, తిరుమల తో పాటు పలువురు వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేందర్రావు మాట్లాడుతూ రాబోయే ఎనిమిది సంవత్సరాల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని పేర్కొన్నారు. కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని ఇందుకోసం కార్పొరేషన్ ఎన్నికల్లో డివిజన్ ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఆశీర్వదించాలని కోరారు. తొమ్మిదో డివిజన్ ను అత్యుత్తమ డివిజన్ గా తీర్చిదిద్దుతామని రాజేంద్ర రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పడిశెట్టి వసంతలక్ష్మి భూమయ్య మాజీ కార్పొరేటర్ ఆకుల నరసన్న నాయకులు అనంతుల రమేష్, శ్యాంసుందర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు డివిజన్ ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. .



# ప్రభుత్వ స్థలాలను గ్రామపంచాయతీకి అప్పగించాలని సర్పంచ్ వినతి

**రామగిరి, జనవరి 28 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండల పరిధిలోని కల్వచర్ల గ్రామంలో వీడీ భవనంతో పాటు, ఇతర అనుబంధ భవనాల నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలాలను గ్రామపంచాయతీకి అప్పగించాలని కోరుతూ కల్వచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి బుధవారం రామగిరి మండల తహసీల్దార్ సుమన్?కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి కీలకమైన వీడీ భవనం, ఇతర పక్కా భవనాల నిర్మాణం కోసం ఇప్పటికే గ్రామంలో ప్రభుత్వానికి చెందిన స్థలాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అయితే అవి గ్రామపంచాయతీ ఆధీనంలోకి రాకపోవడంతో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని, గ్రామ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కల్వచర్ల గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాలన్నింటినీ అధికారికంగా గ్రామపంచాయతీకి అప్పగిస్తే అభివృద్ధి పనులు



వేగవంతమవుతాయని, ప్రజలకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించవచ్చని సర్పంచ్ వివరించినట్లు పేర్కొన్నారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ సుమన్ వినతి పత్రాన్ని స్వీకరించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

### మీర్జంపేట్ సమ్మక్క సారలమ్మ కు మొక్కులు చెల్లించిన

## ఉపసర్పంచ్ శ్యామల-కుమారస్వామి

**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 28 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్. మండలంలోని. .మీర్జంపేట్. గ్రామంలో గల..సమ్మక్క. సారలమ్మ ..వ న.దేవతలను.. ఉప సర్పంచ్ శ్యామల. కుమారస్వామి .బుధవారం రోజున .సందర్శించి . మొక్కులు. చెల్లించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మూల తిరుపతి గౌడ్. వార్డు సభ్యులు. ఉయ్యాల చంద్ర గౌడ్ కల్వల కిషన్ రెడ్డి .బాలగాని రవీందర్ గౌడ్ .రాఘవేంద్రరావు గుర్రాల రమేష్. తిప్పర్తి శ్రీనివాస్. తదితరులు. పాల్గొన్నారు.



## మల్కాపేటలో మున్నూరుకాపు సంఘ భవన పనుల పరిశీలన

### శివంగాలపల్లిలో సమ్మక్క-సారలమ్మకు ప్రత్యేక పూజలు

**కోనరావుపేట: జనవరి.28(ప్రజా జ్యోతి) :** కొనరావుపేట మండలం మల్కాపేట గ్రామంలో మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా నిర్మితమవుతున్న మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణ పనులను భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి డా: చెన్నమనేని వికాస్, పరిశీలించారు అలాగే శివంగళపల్లిలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొని వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు మొక్కారు ఈ కార్యక్రమంలో కోనరావుపేట మండల అధ్యక్షులు (ధర్మారం సర్పంచ్) మిర్యాల్ కార్ బాలాజీ , జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టె రామచంద్రం , బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్ ,ఉపాధ్యక్షులు చింతల పరశురాం ,లీకటి మధు, నాయకులు పురుషోత్తం రావు ,జవ్వాజి తిరుపతి గౌడ్, జింక వెంకట్ ,పాకా మహేష్, పాలకుర్తి శ్రీనివాస్ ,మహిళా మోర్చా అధ్యక్షురాలు తీగల జయశ్రీ ,చల్ల జితేందర్ రెడ్డి, ఎగ్గే మల్లేశం , నోముల భాస్కర్ రెడ్డి, బాలరాజు, తిరుపతి ,తదితరులు పాల్గొన్నారు





## 30న మండల స్థాయి సీఎం కప్ క్రీడలు



**బుగ్గారం, జనవరి 28(ప్రజాజ్యోతి):** బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 30న సీఎం కప్ సెకండ్ ఎడిషన్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సుమంత్, ఎంఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సీఎం కప్ సెలక్షన్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల క్రీడాకారులు తమ వెంట ఆన్లైన్ రిజిస్ట్రేషన్ టికెట్ ప్రతితో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని ఉదయం 10 గంటలకు బుగ్గారం జెడ్పీ హైస్కూల్ పీడీ అరుణ్ కుమార్?కు రిపోర్ట్ చేయాలని సూచించారు.మండల స్థాయిలో కోకో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ తదితర క్రీడల సెలక్షన్లు నిర్వహిస్తామని తెలిపారు. పూర్తి వివరాల కోసం పీడీ అరుణ్ కుమార్ సెల్ నంబర్ 9492210441 ను సంప్రదించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మోహన్ రెడ్డి, సీఆర్?పీ పురుషోత్తం పాల్గొన్నారు.

## కండె మల్లయ్యకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నివాళులు



**రామగిరి, జనవరి 28 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండల పరిధిలోని రత్నాపూర్ గ్రామంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం తండ్రి, శ్రీ.శే. కండె మల్లయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో, తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలుసుకుని, కండె మల్లయ్య మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చిన మంత్రి, కుటుంబ పెద్దను కోల్పోవడం తీరని లోటని, ఈ కష్ట సమయంలో ప్రభుత్వం, పార్టీ తరఫున తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అవసరమైన సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. మంత్రి పరామర్శతో కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనం రామచందర్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరెల్లి కొమురయ్య, ఎల్ల రాంమూర్తి, మట్ట రాజ్ కుమార్, పుల్లెల కొమురయ్య, అడ్డూరి ప్రవీణ్, ధర్ముల వెంకటేష్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మికుల శ్రమ దోపిడీని అరికట్టాలి

### వలస, మహిళా కార్మికులకు భద్రత కల్పించాలి

### - తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 28 (ప్రజా జ్యోతి):** జిల్లాలో కార్మిక చట్టాలు



పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని, కార్మికుల శ్రమ దోపిడీని తక్షణమే అరికట్టాలని తెలంగాణ లేబర్ యూనియన్ (టి.ఎల్.యు) రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని ఎస్.ఎన్. రాయల్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ లేబర్ యూనియన్ ఆరవ జిల్లా సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ఇటుక బట్టీలు, రైస్ మిల్లులు, భవన నిర్మాణం తదితర రంగాలలో కార్మికులు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. పరిశ్రమ రంగంలో వలస కార్మికులతో రాత్రి--పగలు పనులు చేయించుకుంటూ వారి శ్రమను దోచుకుంటున్నారని విమర్శించారు. దీనివల్ల స్థానిక కార్మికులకు ఉపాధి అవకాశాలు కరువవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వలస కార్మికులకు కార్మిక చట్టాలు అమలు చేసి భద్రత కల్పించాలని, మహిళా కార్మికుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎన్ని పోరాటాలు చేసినా కార్మికులకు కార్మిక చట్టాలు అమలు జరగడం లేదని, వారి సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదని అన్నారు. జిల్లాలో వెంటనే కార్మిక చట్టాలు అమలు చేయకపోతే తెలంగాణ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ సదస్సుకు జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజయ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మొగురం మీరియా, పి.డి.ఎస్.యు రాష్ట్ర కోశాధికారి అంగిడి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యం అశోక్ రెడ్డి, జిల్లా నాయకులు బోంకురి కల్పన, కుక్క రజిత, వినోద్ కుమార్, కె. సంధ్య, కె. రాజేశ్వరి, కె. కౌసల్య, మహ్మద్ అంజద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**ఈ నెల 30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ-- కరీంనగర్ ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బండి శ్రీనివాస్**




**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 28 (ప్రజా జ్యోతి):** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతీ--యువకులు ప్రభుత్వ ఉద్యోగాల సాధన కోసం కరీంనగర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ అందిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ బండి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు.తెలంగాణ ప్రభుత్వం, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న తెలంగాణ స్టేట్ స్టడీ సర్కిల్ కరీంనగర్ బ్రాంచ్?లో 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐదు నెలల ఫౌండేషన్ కోర్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కోర్స్ ద్వారా స్టేట్, సెంట్రల్ సర్వీసు ఉద్యోగాలతో పాటు బ్యాంకింగ్, రైల్వే, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్సీ) ఉద్యోగాలకు శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు.ఈ శిక్షణను మొత్తం 100 మందికి ఉచిత భోజన--వసతి సౌకర్యాలతో అందిస్తామని తెలిపారు. గతంలో 928 మందికి శిక్షణ ఇవ్వగా, అందులో 308 మంది వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినట్లు వెల్లడించారు.పెద్దపల్లి జిల్లాకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన అర్హులైన నిరుద్యోగ పట్టభద్రులు వార్షిక ఆదాయం రూ.3 లక్షల లోపు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులు హ్రజు:?/ఛర్‌బంఎఎఆటిఎశ్రీవ.ఏశీ.అఖ/ వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 30, 2026 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరిస్తామని స్పష్టం చేశారు. దరఖాస్తు ప్రక్రియకు ఎలాంటి పరీక్ష ఫీజు అవసరం లేదని పేర్కొన్నారు.అప్లై చేసే సమయంలో ఎస్ఎస్సీ, డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికేట్, మార్కుల మెమోలు, కులం, ఆదాయ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అందిన దరఖాస్తుల నుంచి ఫిబ్రవరి 8న కరీంనగర్‌లో నిర్వహించే ప్రవేశ పరీక్ష ద్వారా 100 మందిని ఎంపిక చేస్తామని తెలిపారు.రిజర్వేషన్ ప్రకారం ఎస్సీలకు 75 శాతం, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు 15 శాతం సీట్లు కేటాయించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా మహిళలకు 33 శాతం, దివ్యాంగులకు 5 శాతం సీట్లు కేటాయిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు 98852 18053 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

# నామినేషన్ల స్వీకరణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జనవరి- 28:** నామినేషన్ల స్వీకరణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అర్బన్ లోకల్ బాడీస్ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేశామని అన్నారు. జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో వచ్చిందని కలెక్టర్ తెలిపారు. నేటి నుంచి జనవరి 30 వరకు నామినేషన్లను స్వీకరిస్తున్నామని అన్నారు. పెద్దపల్లి, మంథని సుల్తానాబాద్ మున్సిపాలిటీలలో మున్సిపల్ కార్యాలయాలలో నామినేషన్లు స్వీకరిస్తున్నామని, రామగుండం నగరపాలక సంస్థకు సంబంధించి నామినేషన్ స్వీకరణ కోసం 8 సెంటర్లను ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 124 వార్డుల పరిధిలో 62 రిటర్నింగ్ అధికారులు, 62 అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నియమించామని తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎలక్షన్ అబ్జర్వర్లు పద్మజ రాణి, సుజాత, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న అరుముళ్ల కావ్యశ్రీకి సహోద్యోగుల అభినందనలు



**జగిత్యాల టౌన్, జనవరి 28, (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లాలోని ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న అరుముళ్ల కావ్యశ్రీ ప్రతిభ కు గుర్తింపు గా 2026 జనవరి 26 ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా తను పనిచేస్తున్న డిపార్ట్మెంట్ లో ఉత్తమ ఉద్యోగి అవార్డు ను కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా తాను పనిచేస్తున్న డిపార్ట్ మెంట్ లోని సహా ఉద్యోగులు అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ ఉద్యోగి అనేది అసాధారణ ప్రదర్శన, నిబద్ధత, డిపార్ట్ మెంట్లోని అన్ని శాఖ వృద్ధికి దోహదపడిన ఉద్యోగులను గుర్తించి సత్కరించే ఒక అధికారిక కార్యక్రమం.ఇది ఉద్యోగుల ఉత్సాహాన్ని పెంచడంతో పాటు, ప్రతిభను గౌరవించడం ద్వారా కార్యాలయంలో సానుకూల పని సంస్కృతిని ప్రోత్సహిస్తుంది అని అన్నారు.తదుపరి అరుముళ్ల కావ్యశ్రీ మాట్లాడుతూ నాకు ఇంతటి గౌరవం వచ్చింది అంటే మీ అభిమానం అని అన్నారు.మీరు నాతో నా వెంబడి ఉండి డిపార్ట్మెంట్ లో అందరం కలిసి సేవ చేస్తున్నందు వల్లే ఈ రోజు ఈ ప్రశంస పత్రాన్ని అందుకున్నాను అని అన్నారు.

# జమ్మికుంటలో 15 ఏళ్ల ఓటు హక్కు గల్లంతు

**ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు**

**తమకు తిరిగి ఓటు హక్కు కల్పించాలి**



**జమ్మికుంట, జనవరి28 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపాలిటీలో ఓటర్ల జాబితాలో అవకతవకలు చోటుచేసుకున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ పరిధిలోని 28వ వార్డుకు చెందిన మూల తిరుపతి తనతో పాటు కుటుంబ సభ్యుల మూడు ఓట్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.తాను గత 15ఏళ్లుగా ప్రతి ఎన్నికలో ఓటు హక్కును వినియోగించుకుంటున్నానని తెలిపారు. ఇటీవల విడుదలైన తొలి ఓటర్ల జాబితాలో తమ పేర్లు ఉండగా, తుది ఓటర్ల జాబితాలో వాటిని తొలగించడం అన్యాయమని అన్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, సరైన కారణం చెప్పకుండా ఓట్లు తొలగించడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయమై సంబంధిత అధికారులను సంప్రదించినప్పటికీ సరైన సమాధానం ఇవ్వడం లేదని మూల తిరుపతి వాపోయారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో నిర్లక్ష్యం కారణంగానే తమ ఓటు హక్కు కోల్పోయామని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తమకు తిరిగి ఓటు హక్కు కల్పించాలని, తప్పిదాలను సరిదిద్దాలని అధికారులను కోరారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కు అని, ఇలాంటి తప్పిదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# సమ్మక్క సారలమ్మ మొక్కుబడులు చెల్లింపు



**తిమ్మాపూర్ జనవరి 28 ( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల రిపోర్టర్ కొంపల్లి శాంతికుమార్ బుధవారం కేశవపట్నంలోని సమ్మక్క సారలమ్మ అమ్మవారి లను తన కుటుంబంతో కలిసి దర్శనం చేసుకున్నారు. దర్శనం చేసుకున్న వారిలో కొంపెల్లి శాంతి కుమార్, హిమజ,శ్రీ గీత తన్వి, కొంపెల్లి రాజయ్య, యశోద, హనుమంతు,పాల్గొన్నారు.

# రాజారాంపల్లి సమ్మక్క సారలమ్మ దర్శనంకు తరలి వచ్చిన భక్తులు

**సౌకర్యాల కల్పనపై భక్తులు సంతృప్తి**

**ఎండపల్లి,జనవరి 28,(ప్రజాజ్యోతి):**మండలంలోని రాజారాంపల్లి సమ్మక్క,సారలమ్మ దర్శనం కోసం బుధవారం అధికంగా తరలివచ్చారు. సమ్మక్క సారలమ్మ దర్శనంలో బాగంగా దేవతలకు ఆలయ కమిటీ చైర్మన్ ఏలేటి శైలేందర్ రెడ్డి పట్టు వస్త్రాలు తీసుకు రాగా ఆలయ కమిటీ వైస్ ఛైర్మన్ మల్లేశం ,గ్రామ సర్పంచ్ సంఘ రమేష్,ఏలేటి వంశీయులు గ్రామ ప్రజలు అధికంగా తరలి రావడం,తో వరాలిచ్చే దేవతలుగా వెలుగొందుతున్న తల్లులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వన దేవతలకు చీర,సారె, పసుపు,కుంకుమలు సమర్పించి భక్తులు బంగారం మొక్కులు చెల్లించుకుంటున్నారు.మేకలు, కోళ్లను కోసుకొని సేద తీరుతున్నారు, జాతర పరిసరాలు కిక్కిరిసిపోయాయి. రహదారుల వెంట చెట్లకింద భక్తులు విడిది చేస్తున్నారు, ప్రకృతి ఒడిలో వంటలు చేసుకొని విందుభోజనాలు చేస్తూ ఇళ్లకు తిరుగు ప్రయాణమవుతున్నారు.కాగా సమ్మక్క సారలమ్మ దర్శనంకు భక్తులకు,ఆలయ కమిటీ చేసిన ఏర్పాట్లపై సంతోషం వ్యక్తం చేస్తూన్నారు,



## గురుకుల పాఠశాలలో సీఎం కప్ పోటీలు

మెడిపెల్లి జనవరి 28 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ అంజుమ ఎం ఈ ఓ ఆకుల లక్ష్మీ నరసయ్య లు తెలిపారు. ఈ పోటీలను శుక్రవారం ప్రారంభిస్తామని, పోటీల్లో పాల్గొనేవారు ఆన్లైన్ రిజిస్ట్రేషన్, ఆధార్ కార్డ్ తీసుకొని ఉదయం 9 గంటల వరకు గురుకుల పాఠశాలకు రావాలన్నారు. బాలికల, మహిళల బాలుర, పురుషుల కబడ్డీ, ఖోఖో,వాలిబల్, అథ్లెటిక్ పోటీలకు నియోజక వర్గ ఎంపికలుజరుగుతయాన్నారు.వివరాలకు మండల క్రీడల కన్వీనర్ శ్రీమతి కే పుష్పలత పీడీ సెల్ నెంబర్ 9440915170 సంప్రదించలన్నారు.. ఈ సమావేశంలో శ్యాంసుందర్ పీడీ,పవన్ పీడీ, అశోక్,ఎం. లక్ష్మణ్ పి ఈ టి లు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామి 42వ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

### --నాలుగు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహణ

జగిత్యాల రూరల్, జనవరి 28, ప్రజాజ్యోతి : జగిత్యాల రూరల్ మండలం లోని తాటిపెల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు 2026 జనవరి 29 గురువారం నుండి 2026 ఫిబ్రవరి01 మాఘ శుద్ధ పౌర్ణమి ఆదివారం వరకు జరుగుతాయి అని ఆలయ ఉత్సవ కమిటీ వారు తెలిపారు ఈ ఉత్సవాలు ఐక్యతకు, ఆధ్యాత్మిక భావనకు ప్రతీకగా ఈ బ్రహ్మోత్సవాలు నిలుస్తాయని అన్నారు. ఈ బ్రహ్మోత్సవాల నిర్వహణలో ఆలయ ఉత్సవ కమిటీ చే అన్ని



ఏర్పాట్లు చేశారు ఆలయ కమిటీ వారుమాట్లాడుతూ 1984సంవత్సరం నుండి కీర్తి శేషులు బోనగిరి శివనాగయ్య వారి వంశీకుల భూదాతల వారి ఆధ్వర్యంలో మరియు భక్తుల సహాయ సహకారంతో నిరంతరంగా జరుగుతున్న ఈ 42 సంవత్సరాలు గా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నాము అలాగే ఈ సంవత్సరం బ్రహ్మోత్సవలలో భాగంగా మొదటి రోజు అయిన 2026 జనవరి 29 న ఉదయం10 గంటలకు ధ్వజారోహణ కార్యక్రమంతో ఉత్సవాలుప్రారంభంచుకొని 30 జనవరి శుక్రవారం రెండవ రోజున స్వామివారి విగ్రహాలను పుర విధుల గుండా ఊరేగింపుగా తీసుకువచ్చి ఉదయం 10 గం 15 నిమిషాలకు స్వామి వారి కళ్యాణం వైభవంగా జరుపబడును అలాగే మూడవ రోజు శనివారం మహిళల చే ఉదయం 9 గం కుంకుమ పూజ నిర్వహణ. చివరి రోజు అయిన 2026 ఫిబ్రవరి 01ఆదివారం మాఘశుద్ధ పౌర్ణమి రోజున ఉదయం సుదర్శన హోమం, గోపాల కాలువలు,దీపోత్సవం, మధ్యాహ్నం విచ్చేసినటు వంటి భక్తులకు మహా ప్రసాదంగా అన్న ప్రసాద వితరణ , సాయంత్రం రథోత్సవం కార్యక్రమాలు నిర్వహించబడును ఈ రథోత్సవం అనంతరం ఈ 42 బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి అని ఆలయ కమిటీ వారి తెలియ చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలని కమిటీ వారు కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు బొలిశెట్టి గంగారెడ్డి సర్పంచ్,వంగరి మాధురి ఉపసర్పంచ్, మ్యాకల నరేష్,బోనగిరి దివ్య,చెప్యాల రాజకుమార్ ,మంగళ లక్ష్మీ, భక శెట్టి రామన్న, బిక్కశెట్టి సౌమ్య,ఆకుల లత, నీరేటి వెంకటేష్,భూస నర్సారెడ్డి,చెప్యాల ప్రతుషా, బొలిశెట్టి రాజేష్, నీరేటి గంగారెడ్డి, ధూప దీప నైవేద్య అర్చక సమాఖ్య తెలంగాణ ప్రథమ అధ్యక్షులు,ఐక్య కార్యాచరణ సమితి(జే ఏ సి) కన్వీనర్ ఆలయ అర్చకులుపండితులుప్రధాన పూజారి ఏటూరిఆంజనేయాచారి,యాజిత్ ఆచార్యులు తదితరులు పాలుగొన్నారు.

## పర్యావరణ సంరక్షణకు శాస్త్రీయంగా మైనింగ్ మూసివేత

- కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి
-మైనింగ్ క్లోజర్ ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలి
-మైనింగ్ ద్వారా వచ్చే ఆదాయంలో 25 శాతం స్థానిక అభివృద్ధికి కేటాయింపు
-మైనింగ్ ప్రభావిత గ్రామాలలో డి.ఎం.ఎఫ్.టి నిధులతో ఉచితంగా సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు
-మైనింగ్ శాఖ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన కేంద్ర మంత్రి




పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జనవరి 28: పర్యావరణ సంరక్షణ కోసం ఖనిజాల మైనింగ్ ముగిసిన తర్వాత మైనింగ్ మూసివేత కార్యక్రమం శాస్త్రీయంగా జరగాలని కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. మైనింగ్ శాఖ పై జిల్లా కలెక్టర్ లతో కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ మైనింగ్ శాఖ పని తీరు పట్ల ప్రజలకు సాధారణంగా పర్యావరణాన్ని, అడవులను నాశనం చేస్తున్నారనే చెడు అభిప్రాయం ఉంటుందని, దానిని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం మైనింగ్ క్లోజర్ శాస్త్రీయంగా చేసి మైనింగ్ పూర్వ పరిస్థితుల పున:రుద్ధరణకు కృషి చేయాలని అన్నారు. మైనింగ్ క్లోజర్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. మైనింగ్ క్లోజర్ కు ముందు తరువాత తేడా స్పష్టంగా తెలిసేలా ఫోటోగ్రాఫీ రికార్డు పెట్టుకోవాలని, మైనింగ్ కార్యక్రమాలు ముగిసిన తర్వాత ఆ ప్రాంతం మళ్ళీ పూర్వ దశకు చేరుకునేలా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అన్నారు.మైనింగ్ క్లోజర్ చేసిన ప్రాంతాల్లో స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించేందుకు గల అవకాశాలు పరిశీలించాలని , అక్కడ స్పోర్ట్స్ కాంప్లెక్స్, పారిశ్రామిక వార్డు, వాణిజ్య కాంప్లెక్స్, గ్రీన్ ఫీల్డ్ ఎనర్జీ, టూరిజం వంటి వివిధ రంగాలలో సంస్థలు ఏర్పాటుకు గల అవకాశాలు సైతం పరిశీలించాలని అన్నారు. డి ఎం ఎఫ్ టి నిధులను మైనింగ్ క్లోజర్ కార్యక్రమం కోసం వినియోగించాలని అన్నారు. డిఎంఎఫ్టి నిధులు మైనింగ్ ద్వారా ప్రభావితమైన ప్రాంతాలలో కనెక్టివిటీ పెంపుదల, స్థానిక ప్రజలకు మెరుగైన విద్య, వైద్య సదుపాయాల కల్పన వంటి పనులకు వినియోగించాలని అన్నారు. ఛత్తీస్గఢ్ లోధి ఒక జిల్లాలో 3480 కోట్ల వరకు డి.ఎం.ఎఫ్.టి నిధులు ఉన్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. మైనింగ్ క్లోజర్ శాస్త్రీయంగా చేసేందుకు చేస్తున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాలు మీడియా ద్వారా ప్రజలకు వివరించాలని అన్నారు.మైనింగ్ ద్వారా ప్రభావితమైన గ్రామాలలో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన క్రింద ప్రజల ఇండ్ల పై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని, లబ్ధిదారుల వాటా క్రింద డి.ఎం.ఎఫ్.టి నిధులు వినియోగించేలా ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని, కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి మైనింగ్ ప్రభావిత గ్రామాలలో ప్రజలకు ఉచిత విద్యుత్తు సోలార్ ప్యానెల్స్ ద్వారా అందేలా చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మైనింగ్ శాఖ పరిధిలో ఇకనుంచి నూతన మైనింగ్ ప్రణాళికలు తయారు చేసే సమయం లోనే మైనింగ్ క్లోజర్, పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ తయారు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మైనింగ్ ప్రాంతాలలో స్థానిక అవసరాల బట్టి ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు 25% నిధులు ఉపయోగ పడాలని అన్నారు. దేశంలో 147 మైన్స్ ను మూసి వేసినట్లు గుర్తించామని, వీటిలో గత సంవత్సరం 24 మైన్స్ ను శాస్త్రీయ బద్దంగా మూసి వేసామని రాబోయే మూడు సంవత్సరాలలో మిగిలిన మైన్స్ శాస్త్రీయంగా మూసి వేసేందుకు చర్యలు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో మైన్స్ మూసి వేసేందుకు కలెక్టర్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సంబంధితఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## రాజారాంపల్లి సమ్మక్క సారలమ్మ దర్శనంకు తరలి వచ్చిన భక్తులు

### సౌకర్యాల కల్పనపై భక్తులు సంతృప్తి



ఎండపల్లి,జనవరి 28,(ప్రజాజ్యోతి): మండలంలోని రాజారాంపల్లి సమ్మక్క,సారలమ్మ దర్శనం కోసం బుధవారం అధికంగా తరలివచ్చారు. సమ్మక్క సారలమ్మ దర్శనంలో బాగంగా దేవతలకు ఆలయ కమిటీ చైర్మన్ ఏలేటి శైలేందర్ రెడ్డి పట్టు వస్త్రాలు తీసుకు రాగా ఆలయ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశం ,గ్రామ సర్పంచ్ సంఘ రమేష్,ఏలేటి వంశీయులు గ్రామ ప్రజలు అధికంగా తరలి రావడం,తో వరాలిచ్చే దేవతలుగా వెలుగొందుతున్న తల్లులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వన దేవతలకు చీర,సారె, పసుపు,కుంకుమలు సమర్పించి భక్తులు బంగారం మొక్కుల చెల్లించుకుంటున్నారు.మేకలు, కోళ్లను కోసుకొని సేద తీరుతున్నారు, జాతర పరిసరాలు కిక్కిరిసిపోయాయి. రహదారుల వెంట చెట్లకింద భక్తులు విడిది చేస్తున్నారు, ప్రకృతి ఒడిలో వంటలు చేసుకొని విందుభోజనాలుచేస్తూఇళ్లకుతిరుగు ప్రయాణమవుతున్నారు.కాగా సమ్మక్క సారలమ్మ దర్శనంకు భక్తులకు,ఆలయ కమిటీ చేసిన ఏర్పాట్లపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు,

# బీర్ పూర్ లో వైభవంగా ప్రారంభమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు



**బీర్ పూర్, జనవరి 28 (ప్రజా జ్యోతి):**
బీర్ పూర్ మండల కేంద్రంలోని పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు మధ్యాహ్నం అర్చక బృందం శాస్త్రోక్తంగా విశ్వక్సేనారాధన, ధ్వజారోహణ, అంకురార్పణ మరియు కలశ స్నాపన కార్యక్రమాలను నిర్వహించారు. జాతర అధికారికంగా ప్రారంభమైనట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు. గ్రామాల్లో స్వామివారి ఊరేగింపుసాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు సేవ బీర్ పూర్ మరియు నర్సింహులపల్లి గ్రామాల మీదుగా అట్టహాసంగా సాగింది. మంగళవాయిద్యాలు, భక్తుల కోలాహలం మధ్య సాగిన ఈ శోభాయాత్ర గురువారం ఉదయం నాటికి గుట్టపై ఉన్న దేవస్థానానికి చేరుకోనుంది. ఈ కార్యక్రమంలో రెనవేషన్ కమిటీ చైర్మన్ చీర్నేని శ్రీనివాస్, సభ్యులు యశోద రమేష్, గుమ్మడి రమేష్, పూడూరి గంగమణి, చల్లా లక్ష్మణ్, ద్యావనపెల్లి జగన్మోహన్, చెక్కపల్లి సత్యం, ఎనగంటి సతీష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బీర్ పూర్ సర్పంచ్ ఎలమట్ల. హరీష్, ఉప సర్పంచ్ ఎనగంటి. జితేందర్, నర్సింహులపల్లె సర్పంచ్ ఎడ్ల సృజన-సుశీల్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ యు. రఘు మరియు సిబ్బంది పాల్గొన్నారు. వేడుకలను అర్చకులు వొద్దిపర్తి సంతోష్ కుమారచార్యులు, చిన్న సంతోషాచార్యులు, మధు కుమార్ మరియు యజ్ఞచార్యులు డింగిరి హేమంత్. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు. బీర్ పూర్ ఎస్ఐ సబ్బాని. రాజు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మున్సిపల్ సమరం షురూ

## కరీంనగర్ మేయర్ పీఠంపై బీఆర్ఎస్-కాంగ్రెస్-బీజేపీ గురి




**కరీంనగర్, (ప్రజాజ్యోతి)**
బుధవారం నుండి నామినేషన్ల పర్వం మొదలయింది. మేయర్ పీఠం కైవసం చేసుకోవడం కోసం బి ఆర్ ఎస్, కాంగ్రెస్, బిజెపి వ్యూహాలు రచిస్తున్నాయి. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠం కేంద్రంగా రాజకీయ వేడి ఒక్కసారిగా పెరిగింది. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మూడు ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా ఈ ఎన్నికలను తీసుకోవడంతో నగర రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి. అధికార, ప్రతిపక్ష వ్యూహాలతో పాటు తెరవెనుక ఆశావహుల కదలికలు చర్చనీయాంశంగా మారాయి.

**తెర వెనుక ఆశావహుల ప్రచారం**
వార్డుల వారీగా కదలికలుఇప్పటినుంచే ఆశావహులు వార్డులలో పర్యటనలు, మద్దతుదారుల సమావేశాలు ప్రారంభించారు. పార్టీ టికెట్లు ఇంకా ఖరారు కాకపోయినా, "సెలెక్ట్--ఎలెక్ట్" ఫార్ములాతో తమ బలాన్ని చాటుకునే ప్రయత్నాలు ఊపందుకున్నాయి. ముఖ్య నేతల దృష్టిని ఆకర్షించేందుకు సర్వేలు, నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

**మందు--విందులతో ఓటర్లకు ఎరరాజకీయ వర్గాల్లో చర్చ**
ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ఓటర్లను ఆకట్టుకునేందుకు పలు మార్గాలు వినియోగిస్తున్నారన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. అయితే పార్టీలు మాత్రం ప్రజాసమస్యలు, అభివృద్ధి హామీలతోనే ప్రజల్లోకి వెళ్తామని చెబుతున్నాయి. ఈ అంశంపై ఎన్నికల సంఘం నిఘా మరింత పెరిగే అవకాశముంది.

**బీఆర్ఎస్ నుంచి గంగుల కమలాకర్ వ్యూహం**
బీఆర్ఎస్ తరపున మాజీ మంత్రి గంగుల కమలాకర్ కీలక వ్యూహంతో ముందుకు వెళ్తున్నట్లు సమాచారం. నగరంలోని తనకున్న స్థానిక బలం, వార్డు స్థాయి నాయకత్వాన్ని సమన్వయం చేస్తూ పాత క్యాడర్‌ను యాక్టివ్ చేయడంపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. గత పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రధాన అస్త్రంగా మలచుకోవాలని బీఆర్ఎస్ భావిస్తోంది.

**బీజేపీ నుంచి బండి సంజయ్ ఎంట్రీ ప్రభావం ?**

**హార్డ్ కోర్ ఓటర్లపై ఫోకస్**
బీజేపీ తరపున కేంద్ర మంత్రి బండి సంజయ్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. నగరంలో బీజేపీకి ఉన్న కోర్ ఓటు బ్యాంక్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు, యువతను ఆకర్షించే అంశాలపై పార్టీ ఫోకస్ పెట్టినట్లు సమాచారం. కేంద్ర ప్రభుత్వ పథకాలు, జాతీయ రాజకీయాలను స్థానిక అంశాలతో మేళవించి ప్రచారం చేయాలనే యోచనలో బీజేపీ ఉంది.

**కాంగ్రెస్ మంత్రుల సమన్వయ వ్యూహం సర్వేలు-సమన్వయం-సెలెక్ట్ ఎలెక్ట్ ఫార్ములా**
కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు. 66 వార్డుల్లో సర్వేలు, కార్యకర్తల అభిప్రాయాల ఆధారంగా గెలిచే అభ్యర్థులను ఎంపిక చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం సాగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన, అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రధాన ఆయుధంగా మార్చాలని పార్టీ భావిస్తోంది.
రసవత్తరంగా మారనున్న నగర రాజకీయాలు

**ఎవరి వ్యూహం ఫలిస్తుంది?**
మూడు ప్రధాన పార్టీల ప్రతిష్ట, నాయకుల వ్యక్తిగత ఇమేజ్‌లు, తెర వెనుక కదలికలు---అన్నీ కలసి కరీంనగర్ మున్సిపల్ సమరాన్ని ఆసక్తికరంగా మార్చుతున్నాయి. చివరకు మేయర్ పీఠం ఎవరి ఖాతాలో చేరుతుందన్నది రాబోయే రోజుల్లో జరిగే రాజకీయ కదలికలపై ఆధారపడి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# వాహనాల వెనక రేడియం స్టిక్కర్లు తప్పనిసరి

## మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి





**మేడిపల్లి జనవరి 28 (ప్రజా జ్యోతి ):** భీమారం మండల కేంద్రంలో ట్రాక్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకై వాహనాల వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేసుకునే కార్యక్రమాన్ని మేడిపల్లి ఎస్ఐ ఎం. శ్రీధర్ రెడ్డి సమక్షంలో చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని, వాహనాల వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లు లేక ఎంతోమంది ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్ని రకాల వాహనాలకు వెనక భాగంలో రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేసుకోవాలని, సెల్ఫోన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం లాంటివి మానుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇదే కార్యక్రమంలో సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ, మేడిపల్లి కేంద్రం వారి సహకారంతో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమారం సర్పంచ్ సంజీవ్, ఉప సర్పంచ్, నవీన్, మేఘమాల, విద్యాసాగర్ రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్వోసి అందజేత



**కొడిమ్యాల, జనవరి 28, (ప్రజాజ్యోతి):**
మండలంలోని చింతల్లపల్లి గ్రామానికి చెందిన కంచె శ్రావ్య అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో కుటుంబీకులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను సంప్రదించగా స్పందించిన ఎమ్మెల్యే ఐదు లక్షల విలువైన ఎల్వోసీ మంజూరు చేయించారు. ఈమేరకు బుధవారం రూ. 5లక్షల ఎల్వోసీని మండల కాంగ్రెస్ నాయకుడు చిలివేరి నారాయణ గౌడ్ బాధిత కుటుంబానికి అందజేశారు. కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కొండూరి రాజేష్, సింగిరెడ్డి వినోద్ రెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

# మేడారం జాతర తొలిరోజే విషాదం

## - జంపన్నవాగులో స్నానానికి దిగి భక్తుడు మృతి

**మేడారం ప్రజాజ్యోతి బృందం**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరలో బుధవారం పుణ్యస్నానం ఆచరించడానికి జంపన్న వాగులోకి దిగిన భక్తుడు మృతి చెందాడు. దీంతో వారి కుటుంబసభ్యులు శోక సంద్రంలో మునిగారు. మంచిర్యాల జిల్లాకు చెందిన కిరణ్ కుటుంబసభ్యులతో కలిసి మేడారం మహా జాతరకు చేరుకున్న అనంతరం పుణ్య స్నానానికని జంపన్న వాగులోకి దిగగా నీటి ప్రవాహ వేగం అధికంగా ఉండడంతో కిరణ్ ప్రాణాలు కోల్పోయారు. రెస్క్యూ టీమ్ గాలింపులో కిరణ్ మృత దేహం లభ్యమైంది. కళ్ళ ముందే తమ కుటుంబ సభ్యుడి మృతదేహం చూసి వారి అరణ్య రోదనలు మిన్నంటాయి. ఈ సంఘటన చూసిన భక్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.